

## భారీ పోలీస్ బందోబస్తు

**ప్రజానావ, కాగజ్‌నగర్:** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో కాగజ్‌నగర్ పట్టణంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేసి ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భద్రతా కారణాల రీత్యా మున్సిపల్ కార్యాలయాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని నిఘా ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రధాన వీధులు, కూడళ్లలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో భద్రతా నమ్మకం పెంచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పట్టణంలో కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతుందని పేర్కొన్నారు.

## కౌన్సిలర్‌కు సన్మానం




**ప్రజానావ, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ పట్టణంలోని 40వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్‌ను గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల రాజేశ్వర్ మంగళవారం శాలువాలతో సత్కరించారు. అనంతరం చరణ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకెళ్లి అభివృద్ధి పనులు అయ్యేలా చూస్తానన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ తో కలిసి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ముండే గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ససానే మాధవ్, మోహితే మారుతి, ఏఐఎంఐఎం మండల అధ్యక్షులు అర్షద్ ఖురేషి, ఆడే క్రాంతి, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సోలంకే భీవాజీ, సమీర్ ఖాన్, ఆడే జైపాల్, పవార్ ప్రకాష్ పాల్గొన్నారు.



### యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

ఆదిలాబాద్ పట్టణ 40వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన చరణ్ గౌడ్ ను యువజన కాంగ్రెస్ భీంపూర్ మండల అధ్యక్షుడు ముశ్రాన్ అహ్మద్ ఘనంగా సత్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్తో కలిసి ముందుకెళ్తామని పేర్కొన్నారు.

## కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా షాహీన్ సుల్తానా





**ప్రజానావ, కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్– బీజేపీ కౌన్సిలర్ల మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన షాహీన్ సుల్తానా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొత్తపల్లి అనిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. అధికారుల పర్యవేక్షణలో, పోలీసు బందోబస్తు నడుమ కౌన్సిలర్లు ఓటింగ్‌లో పాల్గొని తమ మద్దతు తెలిపారు. చైర్మన్‌గా ఎన్నికైన షాహీన్ సుల్తానా, వైస్ చైర్మన్ కొత్తపల్లి అనిత పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

## సత్తుపల్లి డిపోకు 8.44 లక్షల ఆదాయం

**ప్రజానావ, సత్తుపల్లి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి ఆర్టీసీ డిపో ప్రత్యేకంగా నడిపిన నీలాద్రి బస్సులకు విశేష స్పందన లభించిందని, 26 మొత్తం బస్సులు నడపగా రూ.8,44,428 ఆదాయం వచ్చినట్లు డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈనెల 15న ఉదయం 4 గంటల నుంచి 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులు నడిపినట్లు పేర్కొన్నారు. 9,113 కిలో మీటర్లు నడపగా, ఈపీకే 92.66, ఓఆర్ 142 నమోదైనట్లు తెలిపారు. 23,422 మంది ప్రయాణించగా, వారిలో 14,127 మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణించినట్లు పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోల్చితే రూ.26వేల అదనపు ఆదాయం లభించగా, ప్రయాణికుల సంఖ్య కూడా సుమారు 500 మంది పెరిగినట్లు వివరించారు. ఆర్టీసీ బస్సులను ఆదరించిన ప్రయాణికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి పాల్గొన్నారు.

# గ్రంథాలయం ఏర్పాటుతో నైపుణ్యాభివృద్ధి

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ప్రజానావ, ఆదిలాబాద్:** యువత, విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా నైపుణ్యాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన డిజిటల్ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ గ్రంథాలయం మంచి అవకాశమని అన్నారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఇది ఉపయోగకరమని చెప్పారు. డిజిటల్ యుగాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన సిస్టమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. భారత్ దేఖో సంస్థ ద్వారా ఐదు ల్యాప్‌టాప్‌లు అందించబడినట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులు, మోటివేషనల్ వీడియోలను ఉచితంగా వీక్షించవచ్చన్నారు. గ్రంథాలయంలో పుస్తకాలతో పాటు వార్తా పత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో ఉంచాలని, గ్రామ పంచాయతీ సమన్వయంతో నిర్వహణ చేపట్టాలని సూచించారు. మండలంలో ఐటీ స్కిల్ సెంటర్, ఇంగ్లీష్ ఫౌండేషన్ లెర్నింగ్ ప్రోగ్రామ్, త్వరలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



యువత వ్యసనాలు, మొబైల్ దృష్టి మరల్చే అలవాట్లకు దూరంగా ఉండి వసతులను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు ఆధునిక వసతులు కల్పించడంతో పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీ పడగలరన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, సర్పంచ్ కావేరీ, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, నీతి ఆయోగ్ ప్రోగ్రామ్



అధికారి రాహుల్, ఎంపీడీఓ పుల్లారావు, తహశీల్దార్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి దొంగలే అమ్ముడుపోతే ఎలా

**ప్రజానావ, తిర్యాణి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీకి దక్కకుండా కొందరు పార్టీ నాయకులే అమ్ముడుపోయి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపారని జిల్లా నాయకుడు కుర్సేగా శోభన్, కూన సురేష్ విమర్శించారు. మంగళవారం కొమరం భీమ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటి దొంగలుగా వ్యవహరించిన వారికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులు తక్షణమే స్వచ్ఛందంగా పార్టీ నుంచి తప్పుకోవాలని, చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే విధానాన్ని మానుకోవాలని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్రమశిక్షణను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అజ్మీర శ్యాం నాయక్, నైతం రామచందర్ నాయకత్వం వర్ధిల్లాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు కూన సురేష్, తట్ల ఎల్లయ్య, బొల్లం మల్లేష్, రాజు కనుకుట్ల సత్యం, మంగి చిన్ను, కోట్నాక్ గణపతి, దుర్వా



రవి, ఆత్రం దౌలత్‌రావు, మంద మల్లేష్, మంద శ్రీనివాస్, బుర్ర రమేష్, మంగ రాజయ్య, భోగి, బోడుకుంట్ల లచ్చన్న, రాజేష్, నల్లూరి రాజేష్, కొమరం నవీన్, శంకర్, కిరణ్, మానేష్, తెలంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజానావ, తాండూర్:** బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది మంది ఆశీస్సులతో కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. అనంతరం బస్టాండ్ సమీపంలో వృద్ధులకు, ప్రయాణికులకు అరటి పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బా దత్తుమూర్తి, మాజీ ఎంపీపీ పూసల ప్రణయ్ కుమార్, నాయకులు దత్తు దొర, బోనగిరి చంద్రశేఖర్, ఎలుక రాంచందర్, మొగిలి శంకర్, దుర్గం శ్రీనివాస్, పేరక రాజన్న, మద్దిబోయిన అర్జున్, అబూ సాదు, బోడ సతీష్, జాడి పోషం, చింటూ, బాబు ఖాన్, రేపాక రమేష్, రాజేందర్, హనీఫ్, అరవింద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపను తప్పించబోయి ప్రమాదం

### మహిళకు తీవ్ర గాయాలు



**ప్రజానావ, సత్తుపల్లి:** మండలంలోని కిష్టారం గ్రామ సమీపంలోని అన్నపురెడ్డిపల్లి రోడ్డుపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. కిష్టారం గ్రామానికి చెందిన వ్యక్తి తన భార్య, అక్కతో కలిసి ద్విచక్ర వాహనంపై చెరుకుపల్లి గ్రామానికి వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణిస్తుండగా కిష్టారంఉఅన్నపురెడ్డిపల్లి ప్రధాన రహదారిపై అకస్మాత్తుగా ఓ చిన్నారి రోడ్డుకు అడ్డంగా వచ్చింది. ఆమెను తప్పించేందుకు వాహనదారుడు ఆకస్మికంగా బ్రేక్ వేయడంతో బైక్ అదుపుతప్పి కింద పడింది. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న కూరం భద్రమ్మతీవ్రంగా గాయపడ్డారు. ఆమె ఎడమ కాలి మడమ, పాదం భాగం విరిగిపోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సత్తుపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలెట్ ఏకాంత్ వెంటనే ప్రథమ చికిత్స అందించారు. రక్తస్రావం నియంత్రించేందుకు కట్లు కట్టి, సెలైన్, ఆక్సిజన్ అందించారు. మెడకు సీ–కాలర్ అమర్చి అంబులెన్స్‌లోనే అత్యవసర వైద్యం అందిస్తూ బాధితురాలిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి మహిళను ప్రాణాపాయం నుంచి తప్పించిన 108 సిబ్బందిని స్థానిక వాహనదారులు, గ్రామస్తులు ప్రశంసించారు. వారి సేవలను ఖమ్మం జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాల ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ ప్రత్యేకంగా అభినందించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన మున్సిపల్ చైర్మన్



**ప్రజానావ, సత్తుపల్లి:** సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన కౌన్సిలర్లు మంగళవారం దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని ఘనంగా సన్మానించారు. ప్రజల మధ్య ఉంటూ వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని, తాగు నీరు, పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని నూతన పాలకవర్గాన్ని ఆదేశించారు. బాధ్యతతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

**ప్రజానావ, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ మున్సిపల్ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన బండారి అనూష సతీష్‌ను గుడిహత్నూర్ సర్పంచ్ ఆడె శీల ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడాలన్నారు. మీ హయాంలో పట్టణ అభివృద్ధి మెరుగుపడాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముండే గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ససానే మాధవ్, మోహితే మారుతి, ఎంఐఎం మండల అధ్యక్షులు అర్షద్ ఖురేషి, ఆడే క్రాంతి, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సోలంకే భీవాజీ, సమీర్ ఖాన్, ఆడే జైపాల్, పవార్ ప్రకాష్ పాల్గొన్నారు.



## డీసీసీ అధ్యక్షుడి సన్మానం

ఆదిలాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన బండారి అనుషా – సంతోష్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న తర్వాత తొలిసారి ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరినీ కలుపుకొని ఆదిలాబాద్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆదిలాబాద్ పట్టణాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆదిలాబాద్ అభివృద్ధి కోసం తన సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బూర్గుల మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి, చంద్రశేఖర్, తొడసం దౌలత్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు



**ప్రజానావ, తాండూర్:** తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మార్కండేయ ఆలయం సమీపంలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అవుతుండటాన్ని మంగళవారం గుర్తించి తక్షణ చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బందితో పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయించారు. లీకేజీ కారణంగా నీటి వృథా జరగడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సమస్యను పరిష్కరించామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో తాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, స్థానికులు పాల్గొని సహకారం అందించారు. గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

# బొంతపల్లి ప్రజలకు రుణపడి ఉంటా



**ప్రజానావ, గుమ్మడిదల:** గుమ్మడిదల మున్సిపా లిటీలోని బొంతపల్లి ప్రజలకు రుణపడి ఉంటానని 20వ వార్డు బీజేపీ కౌన్సిలర్ గిద్దె విజయ లక్ష్మి అన్నారు. స్వర్గీయ గిద్దె రాజు సతీమణి అయిన ఆమె బొంతపల్లి 20వ వార్డు నుంచి బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. బొంతపల్లి గ్రామంలో బీజేపీ పార్టీ బలోపేతానికి ఆమె భర్త గిద్దె రాజు కీలకపాత్ర పోషించారని గ్రామస్తులు గుర్తుచేశారు. ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి ఎప్పుడూ ముందుండి సేవలు అందించేవారని, ఆయన లేని లోటు గ్రామానికి తీరని నష్టమని యువకులు, గ్రామ పెద్దలు తెలిపారు. పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని భావోద్వేగంగా పేర్కొన్నారు. అనంతరం కౌన్సిలర్ గిద్దె విజయలక్ష్మి మాట్లాడుతూ తన భర్త ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయడం తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. కుల, మత భేదాలు లేకుండా ప్రతిఒక్కరిని గౌరవిస్తూ నిస్వార్థ సేవలు అందిస్తానని, బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక నిధుల సహకారంతో గుమ్మడిదల మున్సిపాలిటీతో పాటు తన వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదారి అంజిరెడ్డి సహకారంతో పార్టీ బీఫామ్ అందినట్టు పేర్కొన్నారు. తన విజయానికి తోడ్పడిన బొంతపల్లి 20వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు.

# మ్యాపింగ్ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





**ప్రజానావ, మంచిర్యాల:** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈఆర్ఓ, ఏఈఆర్ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామపాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓలు వారికి మ్యాపింగ్ చేయడంలో సహకారం అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా చూడాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజానావ, కాగజ్‌నగర్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాగజ్‌నగర్ మండలం కోస్ని గ్రామంలో ప్రాణహిత భవన్‌లో మంగళవారం వేడుకలు జరిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని నాయకులు కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, గోళం వెంకటేష్, మాజీ ఎంపీపీ మాలతి, మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, దాసరి నరేందర్, మండల అధ్యక్షుడు పర్వతి అంజన్న, సర్పంచ్ వాసకే హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ప్రజానావ, ఆదిలాబాద్:** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేసేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద 'ష్యూర్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని' జెండా ఊపి ప్రారంభించారు. సంస్థ రూపొందించిన అవగాహన కరపత్రాలను స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్ట ప్రకారం వివాహానికి అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండి ఉండాలని స్పష్టం చేశారు. ఈ వయస్సు కంటే తక్కువ ఉన్న వారికి పెళ్లి చేయడం నేరమని, ఒకవేళ బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులు, బంధువులతో పాటు దానికి సహకరించిన ప్రతిఒక్కరినీ నేరస్తులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో 'ష్యూర్' ఎన్జీఓ చేస్తున్న కృషిని అభినందించారు. చిన్నారులకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ప్రచార రథం పై ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో భాగంగా సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, జిల్లా సంక్షేమ అధికారి కె మిల్కా, జిల్లా అర్బన్ తహశీల్దార్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, ష్యూర్ ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ వినోద్, సిబ్బంది సంపత్ కిరణ్, సౌజన్య, రామకృష్ణ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు బెనిఫిట్స్ అందించాలి



**ప్రజానావ, మందమర్రి:** సింగరేణిలో విధులు నిర్వహించి రిటైర్డ్ కార్మికులకు త్వరగా బెనిఫిట్స్ అందించాలని ఏరియా జీఎం రాధాకృష్ణ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పర్సనల్ డిపార్ట్‌మెంట్ రివ్యూ మీటింగ్ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్సనల్ డిపార్ట్‌మెంట్ పనులను త్వరితగతిగా ముగించాలని, ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల మెడికల్ ఇన్వాల్యూయేషన్, ఉద్యోగుల గ్రాడ్యుటి, మెడికల్ కార్డు, సీఎం పీఎఫ్ సెటిల్మెంట్లు వీలైనంత తొందరగా యూనిట్ లెవెల్, ఏరియా లెవెల్లో పూర్తి చేసి సీఎం పీఎఫ్ కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జిఎల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ బర్త్ డే



**ప్రజానావ, చేవెళ్ల :** షాబాద్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి షాబాద్ మండల గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

